పవిత్ర మాసం ప్రారంభం
నేటినుంచి రంజాన్ ఉపవాస దీక్షలు
ముస్లిం సోదరులకు కేసీఆర్ శుభాకాంక్షలు
› 2



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




'దివ్యాస్త్ర' సక్సెస్
విజయవంతంగా అగ్ని-5 తొలి టెస్ట్ ఫ్లైట్
ఏకకాలంలో బహుళ లక్ష్యాల ఛేదన › 10

మంగళవారం TUESDAY 12.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 277 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

మంగళవారం, సూర్యోదయం: 6-26, సూర్యాస్తమయం: 6-25. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: విదియ ఉదయం 7-14 వరకు, తదుపరి తదియ తెల్లవారుజామున 4-04 వరకు. నక్షత్రం: రేవతి రాత్రి 8-29 వరకు. వర్జ్యం: ఉదయం 9-47 నుంచి ఉదయం 11-12 వరకు. రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 4-54 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-50 నుంచి ఉదయం 9-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-13 నుంచి రాత్రి 12-01 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-20 నుంచి రాత్రి 7-46 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీసమేతంగా లక్ష్మీనర్సింహస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పూజాదికాల్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖ తదితరులు

# భట్టికి చిన్నపీట

## యాదగిరి నర్సన్న సన్నిధిలో డిప్యూటీ సీఎంకు అవమానం

- బ్రహ్మోత్సవాల ప్రారంభంలో సీఎం రేవంత్ దంపతులు, ఇద్దరు మంత్రులకు పెద్దపీట
- విక్రమార్కకు చిన్న పీటపై చెలరేగిన వివాదం
- మొన్న ఫొటో తొలగింపు.. నేడు చిన్నచూపు
- డిప్యూటీ సీఎం పట్ల కాంగ్రెస్ తీరుపై విమర్శలు
- దైవసన్నిధిలో వివక్షపై దళిత నేతల ఆగ్రహం
- రేవంత్ క్షమాపణ చెప్పాలి: ఆర్‌ఎస్ ప్రవీణ్
- కాంగ్రెస్ నిజస్వరూపమిది: బాల్క సుమన్
- దళితులు, బీసీలపై కాంగ్రెస్‌ది వివక్షే: కవిత

యాదాద్రి భువనగిరి, మార్చి 11 (నమస్తే తెలంగాణ): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం జరిగింది. ప్రొటోకాల్‌లో సీఎం తర్వాతి హోదా కలిగిన డిప్యూటీ సీఎం స్థాయిని కించపరిచేలా క్యాబినెట్ మంత్రుల కన్నా తక్కువ స్థాయిలో కూర్చోబెట్టారు. మరో క్యాబినెట్ మంత్రి కొండా సురేఖకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. సాక్షాత్తూ దేవాదాయశాఖ మంత్రి అయిన సురేఖను కూడా అగ్రవర్ణ మంత్రుల కన్నా తక్కువస్థాయిలో కూర్చోబెట్టారు. జరిగిన అవమానంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన జ్వాలలు రేగాయి. ప్రభుత్వ తీరుపై సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. యాదగిరిగుట్టపై మహా ఉద్ఘాటన తర్వాత రెండో వార్షిక బ్రహ్మోత్సవాలు › 3వ పేజీలో

## ఇందిరమ్మ ఇండ్లకు 22,500 కోట్లు

- రాష్ట్రవ్యాప్తంగా పేదల కోసం 4.5 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- 'సీతారామ' పూర్తికి 97 కోట్లు
- ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి

› 3




# అమల్లోకి సీఏఏ

### నోటిఫై చేస్తూ కేంద్రం ఉత్తర్వులు

- చట్టమైన నాలుగేండ్లకు అమల్లోకి
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు పోర్టల్ రెడీ
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటన
- ఢిల్లీలో భారీగా బలగాల మోహరింపు
- ఎన్నికల వేళ నిర్ణయంపై విపక్షం ఫైర్
- కేరళలో అమలు చేయం: విజయన్

*నాలుగేండ్లుగా ఫ్రీజర్లో ఉన్న వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019ని మళ్లీ తెరపైకి తెచ్చింది కేంద్రం. దేశవ్యాప్తంగా సీఏఏని అమల్లోకి తెస్తూ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల ముంగిట సీఏఏ అమల్లోకి తేవడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి.*

(స్పెషల్ టాస్క్ బ్యూరో)
హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం › 7వ పేజీలో

# కలిసొచ్చిన నేల నుంచే కదన భేరి

### నేడు కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభ

- పార్లమెంట్ ఎన్నికలకు అధినేత కేసీఆర్ శంఖారావం
- ఎస్సారార్ కళాశాల వేదికగా మరోసారి జంగ్‌సైరన్
- లక్ష మందితో బహిరంగసభ నిర్వహణకు ఏర్పాట్లు
- ఆది నుంచీ గులాబీలకు అండగా కరీంనగర్ ప్రజలు
- ఆసక్తిగా గమనిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు



హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ)/కరీంనగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికలకు బీఆర్‌ఎస్ సమర శంఖం పూరిస్తున్నది. ఉద్యమకాలం నుంచి కలిసొచ్చిన కరీంనగర్ గడ్డ మీద నుంచే పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు మరోసారి జంగ్ సైరన్ మోగించనున్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో దాదాపు లక్ష మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను ఖరారు చేసిన నేపథ్యంలో తమకు కలిసొచ్చిన గడ్డ నుంచే మొదటి సభను నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం › 2వ పేజీలో

## కాంగ్రెస్ హామీలపై నిలదీద్దాం

- ఆ పార్టీ ద్రోహాన్ని ప్రజలకు వివరిద్దాం
- రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదు
- ప్రజాక్షేత్రంలో ఆ పార్టీలను ఎండగడదాం
- తెలంగాణకు బీఆర్‌ఎస్సే రక్ష: కేసీఆర్
- చేవెళ్ల, నల్లగొండ లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై భేటీ

› 2

## బీకాం, బీఏకు కొత్త కరికులం

- 21 అటానమస్ కాలేజీల్లో అమలుకు నిర్ణయం
- ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి సమీక్ష

› 3



## పచ్చ బంగారం 18 వేలు

- రికార్డు ధర పలికిన పసుపు
- క్వింటాలుకు రూ.18,299
- పదేండ్లలో ఇదే గరిష్ఠ ధర

› 8

## మరో వారంపాటు 'ధరణి' డ్రైవ్

- పోర్టల్‌లో మార్పుల తర్వాతే దరఖాస్తుల పరిష్కారం
- సిద్ధంగా లక్ష దరఖాస్తుల నివేదికలు: కమిటీ సభ్యులు

› 3












సిరిసిల్ల జిల్లాలో మధ్యమానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు కాళేశ్వరం జలాలు పారితే.. ఓవర్‌ఫ్లో అయిన నీటితో అనంతారం చెరువు నిండేది. దాంతో నిరుటి వరకు వేల ఎకరాలను నిరందిగా పారించుకున్నారు పెద్దలింగాపూర్ వాసులు. ఇప్పుడు పరిస్థితి మారింది. పారకం లేదు.. పంటలేదు. కండ్లముందే ఎండిన పంటలను చూసి ఆవేదనతో రగిలిపోతున్నారు రైతులు. సోమవారం పెద్దలింగాపూర్‌లో ఇలా ఎండిన పంటకు నిప్పుపెట్టారు.

# కోతల సర్కారుకు వాతలే

- 2 లక్షల రుణమాఫీ, బోనస్ హామీ ఏమైంది?
- సాగు వ్యతిరేక కాంగ్రెస్ విధానాలపై రైతుల్లో ఆగ్రహం
- దించుడు నీకు, నీ గురువు చంద్రబాబుకు అలవాటు
- ఓటుకు నోటు కేసులో పట్టపగలే దొరికిపోయినవ్
- ప్రజలను నమ్ముకుంటం.. చిల్లర పనులు చెయ్యం
- బజారు భాష కంటే హీనంగా సీఎం వ్యాఖ్యలు
- సామాజిక న్యాయం డిప్యూటీ సీఎంకే దిక్కులేదు
- ఎరుకల సామాజిక వర్గానికి గవర్నర్ అన్యాయం
- మెదక్, సిద్దిపేట జిల్లాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు



› 2

*రేవంత్.. నిన్ను గద్దె దించుతమని అన్నదెవరు? దించుడు నీకు, నీ గురువు చంద్రబాబుకి అలవాటు. ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికింది నువ్వు. అడ్డదారిలో నడవటం నీకు, నీ గురువుకు అలవాటు. మాకు ఆ ఆలోచన లేదు. మేం ప్రజలను నమ్ముకుంటం. చిల్లర చేష్టలు మాకు అవసరం లేదు. గిట్లనే హామీలు నెరవేర్చకపోతే 5 ఏండ్ల తర్వాత జనమే నిన్ను దించుతరు.* - హరీశ్‌రావు

# వెయ్యికి పైగా పోస్టులు మళ్లీ బ్యాక్‌లాగ్!

- గురుకులాల నియామకాల్లో గందరగోళం
- పీజీటీ, టీజీటీ పోస్టుల్లోనే అత్యధికంగా..
- 3వేల మందికి ఒకటికి మించి ఉద్యోగాలు
- ఖాళీల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అవరోహణ క్రమం తప్పడంతోనే సమస్య



హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): అవరోహణ క్రమం పాటించకపోవడం వల్ల గురుకులాల నియామకాల్లో భారీగా బ్యాక్ లాగ్‌లు ఏర్పడనున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ఇప్పటికి దాదాపు వెయ్యికి పైగా పోస్టులు మళ్లీ బ్యాక్‌లాగ్‌లో చేరినట్టు సమాచారం. అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకున్న అభ్యర్థులందరూ సంబంధిత సొసైటీల్లో రిపోర్ట్ చేస్తే ఈ బ్యాక్‌లాగ్‌ల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నది. తెలంగాణ › 2వ పేజీలో



## బాండ్ల వివరాలు ఇవ్వాల్సిందే

- ఎన్నికల బాండ్ల వెల్లడిపై నేటి సాయంత్రం వరకే డెడ్‌లైన్
- గడువు పెంచే ప్రసక్తే లేదు.. ఎస్బీఐకి తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు
- ఈసీకి వివరాలివ్వాలని స్పష్టీకరణ
- 15న ప్రజల ముందుంచాలని ఎన్నికల సంఘానికి ఆదేశం
- తీర్పు ఎఫెక్ట్.. ఎస్బీఐ షేర్లు పతనం

› 7